సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com



విలేకరులు కావలెను

ఖమ్మం జిల్లాలో..

ఖమ్మం రూరల్,
కల్లూరు రూరల్, ఏన్కూర్

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525




సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...






మంగళవారం 4, ఫిబ్రవరి 2025 8 పేజీలు

- ముక్కలు చెక్కలు చేసేస్తాం...
- సుమారు 3 వేల గజాల స్థలాన్ని పాట్లు చేసి అమ్మేస్తాం...

# రిజిస్ట్రేషన్ శాఖలో "రిజిస్టర్" కాని లీలలు ఎన్నో...!!

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖలో జరుగుతున్న అవినీతి లీలలు ఉన్నతాధికారుల కు రిజిస్టర్ కావడం లేదు. ప్రభుత్వ నిబంధనలు ఏమీ ఉన్నా సరే వాటిని పక్కన పెట్టేసి తమకంటూ కొత్తగా రూల్ బుక్ ను ఏర్పాటు చేసుకొని దందా సాగిస్తున్నారు. ఇదేంటని...? ఎందుకు ఇలా... అని ప్రశ్నించేవారు లేకపోవడంతో కొందరు సిబ్బంది తమ ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని ఉన్న విశాలమైన సుమారు 3 వేల గజాల స్థలాన్ని ముక్కలు చెక్కలుగా చేసి ప్లాట్లుగా అమ్మేందుకు కొందరు ప్రబుద్ధులు సిద్ధమవడం ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

2లో



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందే: ఆర్జేసి కృష్ణ

ఖమ్మం, ఫిబ్రవరి -3: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందేనని బిసి సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు. సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన బీసీ కులస్తుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన కుల గణన లో బీసీ లు 56 శాతం పైగా గతంలో మాట ఇచ్చిన ప్రకారం 42శాతం రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలు జరపాలని కోరారు.అనంతరం కురాకుల నాగభూషణం మట్లాడుతూ ఈ సమాజంలో ఇంకా బీసీ ల పట్ల వివక్ష కొనసాగుతుందని, కులగణన ప్రకారం,కులాల నిష్పత్తి ప్రకారం వారికి రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు.

2లో



# అడవులు లేనిది.. అభివృద్ధి లేదు..

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, ఫిబ్రవరి -3: అడవులు లేనిది అభివృద్ధి లేదని, అభివృద్ధి చెందమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం అటవీశాఖ కార్యాలయ భవన శతాబ్ది ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా. సి. సువర్ణ, సిసిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ డా. భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అధికారులకు నివాళులర్పించారు. అటవీశాఖ లో పనిచేసి పదవీ విరమణ పొందిన, శాఖలో పనిచేస్తున్న అధికారులు తమ అనుభవాలను తెలిపారు.

- ప్రకృతిని వెంటబెట్టుకొని, ప్రకృతితోనే నడవాలి
- అటవీ కార్యాలయ భవన శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

2లో

# ఆ నలుగురు...

- ఒకే డిపార్ట్ మెంట్‌లో నాలుగు ఉద్యోగాలు !!??
- సోషల్ వెల్ఫేర్‌లో జరుగుతున్నా ఉద్యోగ కేటాయింపులు ??
- శంకరుడి డిక్షనరీలో మరెన్నో దాగి ఉన్న రహస్యాలు !

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- తాను ఏంటో నిజాయితీ పరుడునని గొప్పలు చెప్పుకుంటూ రోడ్లపై కనిపించిన వారికీ అనేకంగా కతలు వినిపిస్తుంటాడా ఆ శంకరుడు. ఆ మాటలు విన్న వారు అతను చెప్పే మాటలు నిజమేమోనని భావిస్తుంటారు. ఆ శంకరుడు చెపుతున్న మాటలు విన్న కొంత మందికి "గురుగింజ" సామెత గుర్తుకురాక మానదు.పేరు "శంకరా.బుద్ది వంకర" అన్న శీర్షిక నేటి సూర్య దిన పత్రికలో సోమవారం ఒక కథనం వెలువడిన విషయం పాఠకులకు విదితమే. ఇలా చెప్పుకుంటూ పొతే శంకరుడి డిక్షనరీలో మరెన్నో రహస్యాలు దాగి ఉన్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇకపోతే సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో ఏం జరుగుతుందో సంబంధిత అధికారులకు కూడా తెలియక ముందే ఈ శంకరుడికి ముందే తెలిసిపోతుంటాయి. అసలు ఆ శాఖలో సంబంధిత అధికారులకు తెలియకుండా అనేక పనులను అయన చక్కబెడుతుంటాడు.



2వ పేజీలో...

# రిజిస్ట్రేషన్ శాఖలో "రిజిస్టర్" కాని లీలలు ఎన్నో..!!

మొదటి పేజీ తరువాయి

ఇదంతా ఒకెత్తు అయితే వీరికి జిల్లా కేంద్రంలోని రిజిస్ట్రేషన్ శాఖలో ఉన్నతాధికారుల తో ఉన్న లోపాయకారి ఒప్పందం వల్లే ఈ పట్టపగలే ఈ దందా సాగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. వాస్తవంగా ఆ భూమిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్లాట్లుగా విభజించడానికి గానీ, ఆ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసి అమ్మకాలు చేయడానికి గానీ వీలు లేదు. ప్రభుత్వ నిబంధనలతో తమకు పని ఏంటనే బరితెగింపుతో కొందరు ప్రబుద్ధులు వీటిని ప్లాట్లుగా చేసి అమ్మేందుకు సిద్ధమవడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూత వేటు దూరంలోనే ఈ దందా సాగడం పలువురిని విస్మయానికి గురిచేసింది. గతంలో కూడా రిజిస్ట్రేషన్ శాఖలో జరుగుతున్న లీలలపై కథనాలు వచ్చినప్పటికీ ఏ ఒక్క అధికారి పైనా, సిబ్బంది పైన గాని చర్యలు తీసుకోకపోవడం వల్లే కొంతమంది సిబ్బంది ధనార్జనకు తలుపులు బార్లా తీసినట్లుగా విమర్శలు వస్తున్నాయి. పాల్వంచ పట్టణంలోని సర్వే నెంబర్ 665 లో ఉన్న ఈ భూమిపై కొందరు రియల్ ఎస్టేట్ బ్రోకర్ల కన్ను పడింది. అంతే దానిని కారు చౌకగా చేజిక్కించుకొని కోట్ల రూపాయల లాభార్జన ధ్యేయంగా ప్లాట్లుగా చేసి అమ్మేందుకు సిద్ధమైనట్లు విమర్శలు వినవస్తున్నాయి. ఇది వాస్తవమే అన్నట్లుగా రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తూ వారికి పూర్తిస్థాయి అండదండలు అందిస్తామని హామీ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే ఈ సర్వే నెంబర్ పరిధిలో కొన్ని ప్లాట్లకు సంబంధించి రిజిస్ట్రేషన్ తతంగం కూడా పూర్తయినట్లుగా విశ్వసనీయంగా తెలిసింది. ఇంత జరుగుతున్న ఎవరు ఈ శాఖపై ఉన్నతాధికారులు దృష్టికి సాధించకపోవడం వల్లే అవినీతి తారస్థాయిలో పెరిగిపోయింది అనే విమర్శలు సర్వత్రా వినవస్తున్నాయి. ఇప్పటికైనా రిజిస్ట్రేషన్ శాఖలో జరుగుతున్న అవినీతిపై, ఆ శాఖలో వేళ్లూనుకుపోయిన అవినీతి తిమింగలాల పై చర్యలు తీసుకుంటే తప్ప ఇలాంటి అవినీతి లీలలు జరగవని ప్రజలు భావిస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందే: ఆర్జేసి కృష్ణ

మొదటి పేజీ తరువాయి

బొమ్మా రాజేశ్వర రావు మాట్లాడుతూ రాజకీయాల్లో,వ్యాపారాల్లో అన్ని రంగాల్లో కూడా బీసీల పట్ల చిన్న చూపు తగదని, అన్ని పార్టీలు బిసిలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు.బీసీ నాయకులు కత్తి నెహ్రూ మాట్లాడుతూ 13 శాతం వున్న అగ్ర కులాల్లో ఆర్దికంగా వెనక బడిన వారికి 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం దారుణమని, వెంటనే ఈ.డబ్ల్యూ.ఎస్.రిజర్వేషన్ ను తొలగించాలని కోరారు.కూరపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖమ్మం లో బీసీ గర్జన దిశగా అన్ని బీసీ సంఘాలను సంసిద్ధత చేయాలనికోరారు.అనంతరం నాయకులందరూ అన్ని పార్టీలను,కుల సంఘాలను పిలిచి 42 శాతం రిజర్వేషన్ సాధించేందుకు విస్తృత స్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశం జరపాలని అనంతరం వివిధ కులసంఘాలతో సమావేశం జరపాలని నిర్ణయించారు...

# సీతారాముల దౌర్జన్యాలను అరికట్టాలి

### అక్రమ నిర్మాణాలను నిలిపివేయండి

### చుంచుపల్లి మండల తాసిల్దార్ కి విన్నవించుకున్న బాధితులు



**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో 137 సర్వే నెంబర్ లో కొన్ని సంవత్సరాల క్రితం ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసి,నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేయడం, అక్రమంగా ప్లాట్ లను ఆక్రమించుకొని దౌర్జన్యంగా యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్న బాధావత్ సీతారాం ఆయన అనుచరులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేసారు. దీనిలో భాగంగా కోర్టుదిక్కర్న కు పాల్పడుతూ అక్రమంగా అనేకమంది ప్లాట్లను ఆక్రమించుకొని బాధితులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతూ, అడ్డుకో పోయినా వారిపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న సీతారాములు అయిన అనుచరులపై తక్షణమే చర్యలు తీసుకొని తమ ప్లాట్లను మాకు ఇప్పించాలని బాధితులు సోమవారం చుంచుపల్లి మండల తాసిల్దార్ పి కృష్ణ, గ్రామ పంచాయతీ ఈవో శ్రీ శ్రీనివాస రెడ్డి లకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సీతారాముల అరాచకాలకి అడ్డు అదుపు లేకుండా పోయిందని,ఇప్పటికైనా ఆయన ఆగడాలు ఆగుతాయని బాధితులకు న్యాయం జరుగుతుందని ఎంతో ఆశ తో ఉన్నామన్నారు.గత నాలుగైదు నెలల నుండి సీతారాములు కోర్టు వివాదంలో భూమి ఉన్నప్పటికీ భూమి తానే గెలిచాను అని తప్పుడు కాగితాల సృష్టించి బాధితుల భూములను ఇతరులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నాడని, రాత్రికి రాత్రే మా రూములను కూల్చివేసి దౌర్జన్యంగా రాత్రి వేళలో కొంతమంది అరాచక గ్యాంగ్ ను అడ్డుపెట్టుకొని అక్రమ నిర్మాణాలను చేస్తున్నారని,దీనిపై తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాధితుల తరపున రేణిగుంట్ల రవిచంద్ర ప్రసాద్, ఉకంటి ప్రసాద్, పాయం వెంకన్న, సయ్యద్ అలీ, ఖాజా, చారి, రాయమల్లు, బండారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆ నలుగురు...

మొదటి పేజీ తరువాయి

అదే శాఖలో శంకరుడికి సంబంధించిన బందుగణం గత కొన్ని ఏండ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాలు పొందారని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇది ఇలా ఉంటే ఈ ప్రబుద్ధుడికి సంబంధించిన ఒకే కుటుంబంలోని సోషల్ వెల్ఫేర్ శాఖలో ఆ నలుగురికి ఉద్యోగాలు ఎలా వస్తాయంటూ ఆ శాఖ అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. తాను చెప్పిన వారికే ఉద్యోగాలు ఇవ్వాలని, లేదంటే ఉన్నతాధికారులకు సంఘం పేరుతో తప్పుడు ఫిర్యాదులు చేస్తూంటాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఆయనకు తెలియకుండ వేరే వారికీ ఎవ్వరికైనా విద్యాధికులు కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాలు పొందితే వారి వద్దకు వెళ్లి ఉన్నవి... లేనట్లుగా..లేనివి.. ఉన్నట్లుగా.. కథనాలు సృష్టించి వారి వారి పై మాటలతో దౌర్జన్యం చేస్తాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇలా ఎవరైనా ఇదేమిటని ప్రశ్నిస్తే వారి పై మాటలతో దాడి చేస్తూ భయభ్రాంతులకులు గురి చేస్తుంటాడని పలువురు ఆరోపిస్తున్నారు. అదే సోషల్ వెల్ఫేర్ డిపార్మెంట్ లో తనకంటూ ఒక ముద్ర వేసుకునేందుకు అధికారులపై కూడా తూటాలాంటి మాటలతో భయకంపితులను చేస్తుంటాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదంతా ఎందుకు గత కొన్ని ఏండ్లుగా చదువుకున్న నిరుద్యోగ యువతకు పర్మినెంట్ ఉద్యోగాలు లేకపోవడంతో ఏదో ఒక ఉద్యోగం పొందేందుకు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్దతిలో ఉద్యోగాలు ఇప్పించేందుకు కొన్ని ఏజెన్సీస్‌లు వెలువడ్డాయి. ఆ ఏజెన్సీస్ ల నిర్వాహకుల ద్వారా ఉద్యోగాలను పొందిన వారిని కూడా అతను సక్రమంగా ఉద్యోగాలు చేసుకోనీయకుండా బెరింపులకు గురి చేస్తూ,, ఆ ఏజెన్సీస్ ల నిర్వాహకుల పై ఉన్నతధికారులకు ఫిర్యాదు చేస్తానని బెదిరింపులకు గురి చేస్తుంటాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే ఈ శంకరుడు చెప్పిన విధంగా నలుగురు అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాల్సిందేనని వారి పై ఒత్తిడి చేస్తాడని ఆ నిర్వాహకులు పట్టించుకోకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని పలువురు విమర్శలు చేస్తున్నారు. ఏది ఏమైనా తనకున్న సంఘం పేరుతా అధికారులను, ఉద్యోగులను వేధింపులకు గురి చేతుంటాడని ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే తాము ఉద్యోగాలు సక్రమంగా చేయలేమంటూ తమ తోటి ఉద్యోగులతో చెప్పుకొని ఆవేదన చెందుతున్నారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# అడవులు లేనిది.. అభివృద్ధి లేదు..










మొదటి పేజీ తరువాయి

వెలుగుమట్ల అర్బన్ పార్క్ పై డాక్యుమెంటరీ ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతి ని ప్రక్కన పెట్టుకొని, ప్రకృతి వెంట నడిస్తేనే అన్ని విధాలా ప్రయోజనమన్నారు. అటవీశాఖ కార్యాలయం, కలెక్టర్ క్యాంపు కార్యాలయం, పోలీస్ కమీషనర్ క్యాంపు కార్యాలయాల నిర్మాణం వంద సంవత్సరాలకు పైగా జరిగి, ఇప్పటికి ఉపయోగం ఉన్నాయి. ఇన్ని సంవత్సరాలుగా ఎంతో మంది పెద్దలు అద్భుతంగా పనిచేశారు కాబట్టి, మాకు అప్పుడు ఇక్కడ పనిచేసే అదృష్టం కల్గిందని భావిస్తామన్నారు. కనిపించేది కలెక్టర్, సిపి, డిఎఫ్ఓ అయిన, వారి వెనుక పనిచేసేది వందలాది మంది ఉంటారన్నారు. ప్రతి ఎకరం అటవీ భూమిని కాపాడడానికి అటవీశాఖ అహర్నిశలు కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. అడవులు అడవులు అవసరమా అనే భావన ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఉందని, అడవులు లేనిది అభివృద్ధి లేదని అన్నారు. కృత్రిమ భవనాలు, వస్తువులు కట్టుకొని కొంతకాలం సంతోషంగా వుండగలమేమో కానీ, వచ్చే తరాలకు అన్య6చేసిన వారమవుతామన్నారు. ప్రతి పండగ లో ప్రకృతి ఉంటేనే అభివృద్ధి అనే నమ్మకం పెట్టుకున్నాం, అదే ఆలోచనతోనే ముందుకు వెళుతున్నామన్నారు. అడవుల కున్న విలువ, అడవుల అవసరం గురించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన, చైతన్యం తేవాలన్నారు. ప్రకృతిని తోడుపెట్టుకుంటే ఆర్థికంగా బలపడవచ్చు, ఆరోగ్యా%శీ%గా బలపడవచ్చు, వచ్చే తరాలకు ఒక మంచి ఆస్తిని ఇవ్వవచ్చన్నారు. వైల్డ్ లైఫ్, ఎకో టూరిజానికి అటవీశాఖ చేస్తున్న కృషికి సంపూర్ణ%శీ%గా సహకరిస్తామని కలెక్టర్ అన్నారు. విద్య, వైద్యం, అడవులు అందరికి ఉపయోగంగా వుంటాయని, అందరికి అభివృద్ధి ఇస్తుందని, కాని దాని విలువ కొందరికే తెలుస్తుందని అన్నారు. అందరికోసం కొందరి శ్రమ పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ విశ్రాంత అధికారులు, ఎఫ్డివో లు, ఎఫ్ఆర్వో లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని కాకర్ల గ్రామంలో కొల్లి గోపమ్మ ఇటీవల మరణించారు.గోపమ్మ దశదిన కార్యక్రమం సోమవారం వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ హాజరై మంగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను, మంగమ్మ సోదరుడు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెంగల గురునాథం ను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు,మిరియాల కిరణ్ కుమార్,వెంకన్న,యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జిడుగు రాఘవ, ముత్తయ్య, గోపయ్య, లక్ష్మీనారాయణ, చెరుకుమల్లి నవీన్ చెంగల నాగేష్,కంచిపోగు రాజశేఖర్, మిరియాలు నాగరాజు, చెంగల కృష్ణరావు, సున్నం సతీష్ కుమార్, గడిదేసి కరుణాకర్, నారపోగు సుధాకర్, ఇల్లంగి తిరపతి, బుడిపుడి ప్రభాకర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జారెను సన్మానించిన అచ్యుతాపురం వాసులు





## సర్జరీ నిమిత్తం ఎల్‌ఓసి మంజూరి చేయించిన జారె

## ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాము

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణకు తాము జీవితాంతం రుణపడి ఉంటామని అచ్యుతాపురం వాసులు పేర్కొని ఎమ్మెల్యేను సోమవారం ఘనంగా సన్మానించారు. అశ్వారావుపేట మండలంలోని అచ్యుతాపురం గ్రామానికి చెందిన అవుల చెన్నారావు–విజయదుర్గ దంపతుల నాలుగు సంవత్సరాల వయస్సు గల కుమారుడు కిరణ్ సంజయ్ గుండెసంబంధిత వ్యాధితో బాధపడుతుండగా వారు ఎమ్మెల్యే జారెను సంప్రదించారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జారె హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ట్రీట్‌మెంట్‌కి అయ్యే ఖర్చు రూ.5లక్షలు ఎల్‌ఓసి మంజూరు చేసి ఓపెన్ హార్ట్ సర్జరీకి కృషిచేశారు. బాబు ప్రాణాలు కాపాడినందుకు కృతజ్ఞతతో కిరణ్ సంజయ్ కుటుంబ సభ్యులు సోమవారం గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణను కలుసుకొని కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిడ్ డే మీల్స్ కార్మికుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మొండివైఖరి

## కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రూ 10వేల హామీ అమలుకు డిమాండ్






**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో సోమవారం మిడ్ డే మిల్స్ మండల మహాసభలను జూలూరుపాడు ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించారు.ఈ మహా సభకు గడల మంగమ్మ అధ్యక్షత వహించారు.తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ 10వేల వేతనం ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా 54 వేల మధ్యాహ్న భోజన కార్మికుల విధుల్లో పాల్గొంటున్నారని,నెలకు 3వేల రూపాయలు ఇచ్చి కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులకు ఈఎస్ఐ,పిఎఫ్,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, వంట కార్మికులకు యూనిఫాం లు అందించాలన్నారు. పాఠశాలలన్నింటికి వంట షెడ్లు నిర్మించి గ్యాస్, నీరు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని కోరారు.వంట బిల్లులను కులాల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ,జనరల్ తరహా బిల్లులు చెల్లించటం సరికాదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.30లు చెల్లించాలి డిమాండ్ చేశారు. ఈ మహాసభలో పాల్వంచ మండల కార్యదర్శి ఎండూరు ప్రభావతి,సుజాతనగర్ మండల కార్యదర్శి వహీదా, ముదిగొండ లక్ష్మి, కొరివి ఇందిరా, సత్యవతి, మంగమ్మ, సుశీల,సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# పేదలుగా మార్చే కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ఖాళీ ప్లేట్‌లతో నిరసన




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్పొరేట్, పెట్టుబడి దారులకు అనుకూలంగా పేదలను మరింత పేదలుగా మార్చే బడ్జెట్ అని తెలంగాణ కు మొండి చేయిని చూపిన కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను వ్యతిరేకించాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జగదాంబ సెంటర్‌లో ఖాళీ ప్లేట్ లను ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం ను ఉద్దేశించి ఇల్లందు సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజానీకం ను, కార్మిక, కర్షకులను పూర్తిగా విస్మరించారని అన్నారు. తెలంగాణ కు నిధులు కేటాయించాలని ఖాళీ ప్లేట్ లతో ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ప్రదర్శనకారులు డిమాండ్ చేశారని తెలిపారు. స్వదేశీ నినాదం ఎత్తుకునే ఆర్ఎస్ఎస్ కనుసన్నుల్లో నడుస్తున్న బీజేపీ ప్రభుత్వం విదేశీ ప్రత్యక్ష పెట్టు బడులకు మరింత రాయితీ లు ఇస్తూ ఈ బడ్జెట్లో కేటయింపులు ఇచ్చిందని అన్నారు. ఈ బడ్జెట్ ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక బడ్జెట్ అని కనీసం ఉపాధి హామీ పథకం ఊసే లేకుండా చేసారని అన్నారు. బడ్జెట్ కేటాయింపు కోసం ప్రజలందరు ఆందోళన,పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, ఎం.లక్ష్మి, సర్వన్, ఆర్.బి.జె రాజు, నాగరాజు, సత్యనారాయణ కోరి,వజ్జా సురేష్,మైమూద పాల్గొన్నారు.

# తునికాకు కట్టకు రూ.6లు చెల్లించాలి

## కాంట్రాక్టర్లకు సముచితమైన రేట్లకు టెండర్లను కేటాయించాలి

## సకాలంలో ప్రూనింగ్ పనులు చేపట్టాలి

## సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ డిమాండ్

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 సీజన్లో తునికాకు సేకరణకు కాంట్రాక్టర్లను ఆహ్వానించి టెండర్లు వేసి వెంటనే ప్రూనింగ్ పనులు చేపట్టాలని సిపిఐ (యం–యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 ఆకులతో కూడిన కట్టకు రూ 6లు ప్రభుత్వ ధరగా నిర్ణయించాలన్నారు. కొన్నేండ్లుగా పెండింగులో వున్న బోనస్ ను ఆకుసేకరణకు ముందే ఆదివాసులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. తునికాకు కూలీలకు రావాల్సిన బోనస్ డబ్బుల చెల్లింపులలో అవకతవకలు, అవినీతి, అక్రమాలు జరిగినట్లు వెలుగులోకి వచ్చాయని వీటిపై సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తునికాకు రేటును పెంచడం ద్వారా కూలీలు ఆకు టార్గెట్ను పూర్తిచేయడంతో పాటు, కూలీలకు ప్రభుత్వానికి, కాంట్రాక్టర్లకు ఆదాయం పెరుగుతుందన్నారు. బహుళ ఆదాయలకు అవకాశం వున్న తునికాకు సేకరణకు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. తునికాకు సేకరణ సందర్భంలో సంభవించే అన్ని రకాల ప్రమాదాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, అలాగే ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఆరు లక్షల మంది ఆదివాసీలు, గిరిజనులు పేద ప్రజలు తునికాకు సేకరణపై ఆధారపడి జీవిస్తున్నారని ప్రధానంగా వ్యవసాయం తర్వాత రెండవ ఆదాయం తునికాకు సేకరణే అని తెలంగాణ రాష్ట్రంలో 196 యూనిట్లు ఉన్నాయని అన్నారు. ఆకు కొరతగా ఏర్పడుతున్న నేటి పరిస్థితుల్లో తునికాకు కోతకు సంబంధించిన అన్ని పనులకు కూలీరేట్లు, ఉల్టా, పల్టా రేట్లు, కల్లెడార్లు, గిర్దావర్ల జీతాలు, లోడింగ్ అన్ లోడింగ్ వంటి అన్ని రకాల పనులకు, స్త్రీ–పురుషులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, శ్రమకు తగ్గట్లుగా ప్రభుత్వమే రేట్లు పెంచి అమలు చేయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ (యం–యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదని తెలిపారు.

# అండర్ 19 క్రికెటర్ గొంగడి త్రిషకు అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** డిఫెండింగ్ ఛాంపియన్‌గా అడుగుపెట్టి రెండో సారి మహిళల అండర్–19 టీ–20 క్రికెట్ వరల్డ్ కప్ విజేతగా నిలిచిన భారత జట్టుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిష్టి ప్రదర్శనతో దక్షిణాఫ్రికాను ఓడించి అంతర్జాతీయ స్థాయిలో దేశ ఖ్యాతిని ఇనుమడింపజేశారని టోర్నీ మొత్తం తనదైన బ్యాటింగ్, బౌలింగ్‌తో అద్భుత ప్రదర్శన చేసిన మన తెలంగాణ బిడ్డ భద్రాచలంకు చెందిన క్రికెటర్ గొంగడి త్రిష అందరికీ గర్వకారణంగా నిలిచారన్నారు. భారత మహిళల జట్టు భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని అండర్ 19 టి20 విజయంతో యావత్ భారతానికి మహిళ లోకానికి ఆదర్శంగా నిలిచిందని భద్రాద్రి రాముడు వారి ఆశీస్సులతో భద్రాచలానికి ప్రపంచ పటంలోనే ఓ కీర్తిని పూర్తిని పూర్తిగా ప్రతిబింబించేలా చాటి చెప్పిన భారత అండర్ 19 క్రికెట్ జట్టుకు, క్రికెటర్ గొంగడి త్రిషకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# వెంకన్న మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)** మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన చాతర్ల వెంకన్న కి ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సోమవారం ఆయన పార్థివ దేహానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి,ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మనపల్లివిద్యుత్ సబ్ స్టేషన్‌లో కలెక్షన్ కౌంటర్



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ లో వినియోగదారులకు విద్యుత్ రెవెన్యూ కలెక్షన్ కౌంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఏ ఈ. పిండిప్రోలు బుజ్జి కన్నయ్య సోమవారం తెలిపారు. బొమ్మనపల్లి ఏరియాలో ఉన్న 48 గ్రామాలకు సంబంధించిన గృహ,వ్యాపారంచేస్తున్న, 5 హెచ్. పి. మోటర్ లకు వ్యవసాయం చేస్తున్న, వినియోగదారులకు విద్యుత్ బకాయిలు చెల్లించుటకు, బొమ్మనపల్లి విద్యుత్ శాఖ బొమ్మనపల్లి సెక్షన్ ఆఫీస్ లో ,ప్రత్యేక విద్యుత్ రెవెన్యూ కలెక్షన్ కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 4నుండి 15 తేదీ వరకు ,ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు, బకాయిలు చెల్లించి రసీదు పొందగలరని కోరారు.వినియోగదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

# తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ పార్టీ నిరసన





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు వివక్ష చూపించిన తరుణంలో కేంద్ర ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ మండల కేంద్రమైన టేకులపల్లి లో సోమవారము కాంగ్రెస్ నాయకులు నిరసన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూ 26వేలకోట్ల పన్ను కేంద్రానికి చెల్లించినప్పటికి, తెలంగాణ రాష్ట్రంపై కపటప్రేమ చూపించటం పై, మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కేంద్రప్రభుత్వ వైకరి డౌన్, డౌన్ అంటూ ,నినాదాలతో నిరసన వ్యక్తం చేస్తూ, రాష్ట్రానికి రావాల్సిన నిధులను తక్షణమే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు .కోరం. సురేందర్,మండల అధ్యక్షులు భూక్యా దేవానయక్ ,నాయకులు రెడ్యా నాయక్,ఈది గణేష్, పోశాలూ, చందర్ సింగ్,మూడ్ గణేష్, వీరభద్రమ్,మంగిలాల్, బండ్ల రజినీ, బోడ సరిత, రజియా,బండ్ల శ్రీను, ఉండేటీ ప్రసాద్, ఆఫ్రోజ్,లక్కినేని శ్యామ్, రాశమల్ల నర్సయ్య, లక్ష్మయ్య,మచ్చా సుధాకర్, సర్దార్, బానోత్ రవి,నాగేశ్వరావు, ఖానా,ఈశ్వర్,శేఖర్, బన్సి లాల్,కోటి, విజయ్, సురేందర్,మురళీ,జింకల రాజు, హనుమంతు, వెంకట్, ధర్మయ్య, తులసిరాం, సైదులు, కత్తుల వెంకట్, బాలకృష్ణ, శంకర్, రవీందర్, మాడే మధు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యల పై తప్పక చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ బదిలీ తన భర్త మూడు సంవత్సరాల క్రితం చనిపోయాడని, అతని వృద్ధాప్య పెన్షన్ రద్దు కావడంతో వయోభారం వల్ల తనకు పక్షవాతం వచ్చిందని, తనకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని చేసిన దరఖాస్తులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని డీఆర్డీఓకి సిఫార్సు చేశారు. పాల్వంచ మండలం పిల్లవాగు గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన చిన్న సన్నకారు రైతులకు ఉన్న భూమిలో వర్షం నీటి మీద ఆధారపడి పంటలు పండిస్తున్నామని, వర్షాలు లేకపోవడం వల్ల తమ పొలంలో వేసిన పంటలు మొత్తం ఎండిపోవడం జరిగిందని, తమ స్థితిగతులను పరిశీలించి పొలాల్లో వ్యవసాయ బోర్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగిన చర్యల తీసుకోవాలని ఐటీడీఏ పీవో కి సూచించారు. కొత్తగూడెం మండలం రామవరం 10వ వార్డు, 6వ వార్డు మధ్యలో ఉన్న వాగు (కుంట)లో వ్యర్థాల వల్ల గ్రామ ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులుపడుతున్నామని, కొత్తగూడెం మున్సిపాలిటీ వారికి ఆదేశాలు జారీ చేసి ఆ కుంటను శుభ్రం చేసి గ్రామ ప్రజలకు దాని వల్ల వచ్చే రోగాల నుండి కాపాడగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ ను వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్తగూడెం మండలం 36వ వార్డుకు చెందిన అజ్మీర సురేష్ అనే వ్యక్తి తనకు ఎటువంటి ఉపాధి లేక రోజు కూలీ పనులకు వెళ్తున్నానని ఏదైనా ఎస్టీకి సంబంధించిన స్కీం కింద స్వయం ఉపాధికి ముద్ర లోన్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగిన చర్యలు కోసం గిరిజన సంక్షేమ శాఖ అధికారికి సిఫార్సు చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సఫాయి బస్తీలో తమ ఇళ్ల పై నుండి విద్యుత్ శాఖ 11 కేవీ హెచ్టీ లైన్ వేసారని, ఏ సమయంలోనైనా ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని, తమ ఇళ్ల పై ఉన్న 11 కేవీ హెచ్టీ లైను వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని చేసిన దరఖాస్తును పరిశీలించి సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాస్కెట్ బాల్, హాకీ క్రీడాకారులను సన్మానించిన చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** కేటిపిఎస్ 5,6 దశల బాస్కెట్ బాల్, హాకీ క్రీడాకారులను,అలాగే టేబుల్ టెన్నిస్ , టెన్నీకాయిట్, చెస్,క్యారంస్ లలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచి బహుమతులు సాధించిన మహిళా ఉద్యోగులను చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావు సన్మానించారు. జనవరి 21వ తేదీ నుంచి 23 వరకు కేటిపిఎస్ స్పోర్ట్స్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. అదే విధంగా బాస్కెట్ బాల్ కెప్టెన్ కే.వాసు, హాకీ కెప్టెన్ జి.వెంకటేశ్వర్లు, వైస్ కెప్టెన్ ఎస్. మంగులాల్ లను కూడా సన్మానించారు. ఈ సంధర్భంగా ప్రభాకర రావు మాట్లాడుతూ క్రీడలు మనకు శారీరకంగా, మానసికంగా ఎంతో మేలు చేస్తాయని, అలాగే టి ఎస్ జెన్కో స్థాయి క్రీడలలో కేటిపిఎస్ –5, 6 దశలకు మంచి పేరు తీసుకొచ్చిన ఉద్యోగులను, ప్రత్యేకంగా మహిళా ఉద్యోగులను పేరుపేరునా అభినందించారు. ఈ కార్యక్రమంలో కేటిపిఎస్ –5,6 దశల స్పోర్ట్స్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ ఎస్ ఈ, సివిల్ బి. మొక్షవీర్, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ, ట్రేసరర్ లు టి.వీరాస్వామి, వై.టి.ఎం కే.రాజు (నాని), వెల్ఫేర్ ఆఫీసర్ బి.రాధా కృష్ణ పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మొండిచేయి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసి మొండి చేయి చూపెట్టిందని కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎస్కే ఖదీర్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం కేంద్ర ప్రభుత్వ ద్వందనీతికి వ్యతిరేకంగా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించినా కూడా ఏ ఒక్క ఎంపీ కూడా బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. అనేకమార్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ ఇవ్వాలని ప్రధానమంత్రి మోడీకి, ఇతర కేంద్ర మంత్రులకు విన్నపాలు చేసిన పట్టించుకోకుండా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో తగిన ప్రాధాన్యత కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ లో అత్యధిక టాక్స్ కట్టే రాష్ట్రాల్లో తెలంగాణ టాప్ 10లో ఉంటుంది కాని రాష్ట్రానికి మాత్రం ఎలాంటి ప్రత్యేక ప్యాకేజీ లు కాని నిధులు కాని ఎందుకు కేటాయించారన్నారు. ఆర్థిక వ్యవస్థ బాలేకున్నా, కేంద్రం ఎలాంటి నిధులు కేటాయించక పోయిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ మంత్రుల సహాయ సహకారాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఒకదాని తర్వాత ఒకటిగా ప్రతీ పథకాన్ని తెలంగాణ ప్రజలకు చేరవేస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఈ విషయాన్నీ గమనించి రాబోయే స్థానిక ఎలక్షన్స్ లో ఇలాంటి ప్రభుత్వానికి సరైన సమాధానం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధారా అశోక్, మండల నాయకులు ఖాసిం, వాజిద్, వెంకటేశ్వర్లు, గణేష్, అఫ్రోజ్, రవి, చంద్రశేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు –టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)–** దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలని అవి మనిషిలో మంచి పరివర్తన తెచ్చే నిలయాలు కావాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. మండల కేంద్రం సింగభూపాలెంలో కన్నుల పండుగలా జరిగిన శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె.వీరహనుమంతరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసి అధ్యక్షులు అల్లడి.నర్సింహారావు, కొత్తగూడెం పట్టణ ఓబీసీ అధ్యక్షులు జయప్రకాష్, గాజుల.సీతారాములు, చందూ, స్థానికులు పాల్గొన్నారు.

## దేశ రైతాంగానికిఎలాంటిలాభం లేని కేంద్ర బడ్జెట్



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** దేశ రైతాంగానికి ఎలాంటి లాభం లేని బడ్జెట్, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ఏర్పాటు చేసిందని టేకులపల్లి మండల కేంద్రంలో కిసాన్ సంయుక్త మోర్చ (ఎస్.కె.ఎమ్) భాగస్వామ్య నాయకులు సోమవారం విమర్శించారు. సంఘాల సమావేశం నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ సంయుక్త మోర్చ (ఎస్.కె.ఎమ్) జిల్లా కన్వీనర్ బాణోత్ ఊక్ల మాట్లాడారు. మోడీ ప్రభుత్వం 2025 – 26 సంవత్సరం గాను ,ఆమోదించుకున్న కేంద్ర బడ్జెట్ తో ,దేశ రైతాంగానికి ఎటువంటి ఉపయోగం లేదని, కార్పోరేట్ శక్తులకు అనుకులంగా ఉందని, మధ్య తరగతి ప్రజలను ,పూర్తిగా నిర్మల సీతరామన్ అంకెల గారడీ లో ముంచారని ,ఢిల్లీలో రైతులు సంవత్సర కాలం పాటు చేసిన, ఉద్యమానికి అనేక హామీలను ఇచ్చి ,నేడు ఆ హామీలను మరిచారని, రైతాంగ వ్యవసాయ సబ్సిడీ, ఎరువుల రుణాలు , తదితర అంశాలను పట్టించుకోకుండా, ఆమోదించుకున్న బడ్జెట్ తో ,రైతాంగాన్ని నష్టమే, తప్ప లాభం లేదని ,కార్పొరేట్ అనుకూల బడ్జెట్ వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గుగులోత్ రాంచందర్, సిపిఎం నాయకులు కడుదల .వీరన్న, సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు ఉప్పరబోయిన రాంమూర్తి, సిపిఐ (ఎం–ఎల్) మాస్ లైన్ నాయకులు జర్పుల సుందర్, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా సహయ కార్యదర్శి పెనక రామస్వామి, నాయకులు భూక్య పంతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏడవ దశ బాధ్యతలు చేపట్టిన సీఈని సన్మానించిన తెలంగాణ యూనియన్



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** కేటిపిఎస్ 7 వ దశ ఇంచార్జ్ చీఫ్ ఇంజనీర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కే శ్రీనివాస్ బాబుని సోమవారం టిఆర్‌వికేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చములు అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కేటిపిఎస్ 7వ దశ రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు దెంచనాల రాంబాబు, ముత్యాల రాంబాబు, జెన్కో నాయకులు ధర్మపురి నాగేశ్వరరావు, ఎండీ అమీన్, సల్లం పరమేష్, ఎస్కే మల్సూర్, రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారం దాసు వెంకటేశ్వర్లు, రీజినల్ వైస్ ప్రెసిడెంట్స్ రషీదాబాను,మేరెడ్డి వేమారెడ్డి, ఖదీర్ , రీజనల్ ట్రెజరర్ అచ్చుకోటిలింగం రీజనల్ నాయకులు రవీందర్, సంపత్ ,శ్రీధర్ , భానుమూర్తి ,జార్జ్, ఎం వెంకటేశ్వర్లు, దుంపటి శ్రీను, భవాని రమేష్,సిహెచ్ వెంకన్న, యాకయ్య వెంకన్న ,ఆర్టిజన్ నాయకులు భరద్వాజ్, అనిగంటి కృష్ణ,అవినాష్, జగదీష్, పోతురాజు, కిరణ్, అజయ్, పౌలు, ప్రభాకర్ రెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ లాజిస్టిక్స్ (కార్గో) సేవలపై అవగాహన ర్యాలీ





**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణంలో కార్గో లాజిస్టిక్స్ ఏటీఎం రామారావు ఆధ్వర్యంలో ఖమ్మం రీజియన్ మార్కెటింగ్ టీంతో కార్గో సేవలు పైన అవగా హన ర్యాలీని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి షాప్ కు వెళ్లి కార్గో సేవల వివరిస్తూ వారికి హెూమ్ డెలివరీ పాంప్లెట్లను పంచుతూ ఆటో ద్వారా కొత్తగూడెం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం పట్టణం నుండి ఎక్కువ మొత్తంలో పార్సెల్ బుక్ చేసిన కస్టమర్లను గుర్తించి వారికి ఖమ్మం రీజియన్ డిప్యూటీ ఆర్ ఎం (ఆపరేషన్) జి ఎన్ పవిత్ర ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం కార్గోలాజిస్టిక్స్ ఏటీఎం రామారావు మాట్లాడుతూ పట్టణ పరిసర గ్రామాల ప్రజలు ఆర్టీసీ కార్గో లాజిస్టిక్స్ సేవలను వినియోగించుకోవాలని అదేవిధంగా హైదరాబాదులో హెూమ్ డెలివరీ సదుపాయం ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. లాజిస్టిక్ సేవలను అందరు వినియోగించుకోగలరని కోరారు.

### కస్టమర్స్ ఆదరణ చాలా బాగుంది : డిప్యూటీఆర్ ఎం (ఆపరేషన్) జీ.ఎన్.పవిత్ర

2020 సంవత్సరంలో చిన్న ప్రయత్నం గా ప్రారంభమైన లాజిస్టిక్స సేవలు వినియోగదారుల ఆదరణతో అందరి సమిష్టి కృషి వల్ల మెరుగైన సేవలు అందిస్తూ దినదినాభివృద్ధి చెందుతూ వస్తుందని డిప్యూటీఆర్ ఎం (ఆపరేషన్) జీ.ఎన్.పవిత్ర అన్నారు. ఖమ్మం రీజియన్ వ్యాప్తంగా మరిన్ని పాయింట్స్ ఏర్పాటు చేసి మరింత మెరుగైన సేవలు వినియోగదారులకు అందించాలని ఆలోచన చేస్తున్నా మని తెలిపారు. కొత్తగూడెం జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు.

సూర్య www.suryaa.com
మంగళవారం 04 ఫిబ్రవరి 2025

## వేల గొంతులు- లక్షల మాదిగల డప్పుల మహా ప్రదర్శన జయప్రదం చేయండి..

**-ఎమ్మార్పీఎస్ నాయకుడు ఆదేర్ల అంజయ్య మాదిగ.**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి3)మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆదేర్ల అంజయ్య మాదిగ మాట్లాడుతూ.. మన్యశ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎన్నో సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు చేసి సాధించిన హక్కులను కాపాడుకొనుటకు ఫిబ్రవరి 7వ తేదీన వేల గొంతులు,లక్ష డప్పులు మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శనకు మాదిగస్తులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అలాగే ప్రతి మాదిగ బిడ్డలు ఎవరి డబ్బుకు వారే సంకనేసుకుని ఫిబ్రవరి 7వ తేదీన శుక్రవారం చలో హైదరాబాద్ తరలిరావాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకోవడంలో విఫలం అయ్యారని వెంటనే ఎస్సీ వర్గీకరణ పై తక్షణమే నిర్ణయం తీసుకొని వర్గీకరణ అమలు చేయాలని కోరారు.

## నూతనంగా ఎన్నికైన టీఎన్జీవోస్ కార్యవర్గాన్ని మర్యాదపూర్వక కలిసిన సంఘం నాయకులు



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

నూతనంగా ఎన్నికైన టీఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటపల్లి .శ్రీనివాసరావు, కార్యదర్శి. బుల్లెట్ శ్రీనివాసులను ఇతర జిల్లా కార్యవర్గాన్ని సిపిఓ కార్యాలయ ఎంపీ ఎస్ ఓ లు మర్యాదపూర్వకంగా కలిసి అధ్యక్ష కార్యదర్శులను పూల బోకే మరియు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఎంపీఎస్వోలకు ఉద్యోగులకు టీఎన్జీవో సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు సంఘం చేసే ప్రతి కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని సూచించారు. సన్మానించిన వారిలో ఎంపీఎస్వోలు నాగేశ్వరరావు, సుమన్, తిరుపతి, సైదులు తో పాటు టిఎన్ న్యూస్ జిల్లా నాయకులు బి .శ్రీధర్ సింగ్, పెద్దినేని .రాధాకృష్ణ ,కరణ్ సింగ్, ఎర్రమళ్ళ. శ్రీనివాసరావు, అస్లాం ఈ డి .సత్యనారాయణ ,ముఖిత్ తదితరులు పాల్గొన్నారు.

## (దశ దిన) కర్మ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్ :-**

ముదిగొండ మండలం బాణాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరికంటి వెంకయ్య 11వ రోజు దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తలూరి దంపతులు ఆదర్శప్రాయం

**-అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

చిత్తలూరి తంబి ట్రస్ట్ నిర్వాహకులు చిత్తలూరి రాజా, వీరమ్మ దంపతులు ఆదర్శప్రాయులని, వారి కుమారుడిగా చిత్తలూరి ప్రసాద్ కూడా ఉపాధ్యాయ, ప్రజా సేవా కార్యక్రమాల్లో మంచి గుర్తింపు పొందారని ఆశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. ఇటీవల మృతి చెందిన చిత్తలూరి దంపతుల సంస్మరణ సభ ను సోమ వారం పట్టణంలోని చిత్తలూరి రాజ వీరా టవర్స్ నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా హాజరైనఅశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వమత ప్రార్ధనలు నిర్వహించగా సుదర్శనాచార్యులు, సంతోష్ కుమార్, అలమా మౌలానా, మున్వర్ ఖాన్, జాఫర్, మ్యాథ్యుస్, అరుణ్ లు మూడు మతాలకు సంబంధించిన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్తుపల్లిలో చిత్తలూరి కుటుంబానిది పెట్టింది పేరని, వృత్తిరీత్యా ఉపాధ్యాయ రంగంలో రాణిస్తూ, పి ఆర్ టి యు రాష్ట్ర నాయకునిగా సేవలందిస్తూనే, పరోక్షంగా గురుజ్యోతి ఫౌండేషన్, చిత్తూలూరి తంబి వృద్ధాశ్రమం నిర్వహిస్తూ ప్రజాసేవపై వారికి ఉన్న మక్కువను చాటుకుంటున్నారని అభినందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలు రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంతి ఉద్యోగుల సంఘం బాధ్యులు చిత్తలూరి కుటుంబం గురించి మాట్లాడుతూ సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో చిత్తలూరు కుటుంబానిది ప్రత్యేక స్థానమని కొనియాడారు. వారు చేపట్టిన సేవా కార్యక్రమాలే వారికి శ్రీరామ రక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు డాక్టర్ గండికోట రమాకాంత్, మోరిశెట్టి సాంబశివరావు, ఫయాజ్ అలి, ఆర్యవైశ్య సంఘం నాయకులు వందనపు సత్యనారాయణ, సమిషెట్టి శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు ఉడతనేనీ అప్పారావు, రామిశెట్టి సుబ్బారావు, గాదిరెడ్డి సుబ్బారెడ్డి, గ్రాండ్ మౌలాలి, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, టిడిపి నాయకులు పోట్రు రామారావు, సిపిఎం నాయకులు రావుల రాజబాబు, సిపిఐ నాయకులు విజయ్, సిపిఐ ఎం.ఎల్ (ప్రజా పంథా) నాయకులు అమర్లపుడి రాము, గంటా శ్రీను, శరత్, వెంకటరెడ్డి, పి ఆర్ టి యు రాష్ట్ర, జిల్లా, పలు మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

**- హెల్త్ కార్డులు, అక్రిడేషన్ సమస్యలకు త్వరలోనే పరిష్కారం**

**- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- కూసుమంచిలో పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం**





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్**

అర్హులైన ప్రతీ జర్నలిస్టుకి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్ల స్థలం మంజూరు చేయించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి లోని విజయరామ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల సమావేశంలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.... ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తమ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టు ఇండ్ల సొసైటీ సమస్య సుప్రీం కోర్టు పరిధిలో ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియ గురించి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అతి త్వరలోనే వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అక్రిడేషన్, హెల్త్ కార్డుల మంజూరు జాప్యం, అమలులో తలెత్తుతున్న లోపాలను సవరిస్తామని తెలిపారు. అలాగే మీడియా మిత్రుల విజ్ఞప్తి మేరకు కూసుమంచి కేంద్రంలో మీడియా హౌజ్ కానీ ప్రెస్ క్లబ్ కానీ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇవి కాకుండా ఇంకా ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు. తన పరిధిలో ఉన్న సాధ్యమైన , న్యాయమైన కోరికలన్నీ పరిష్కరిస్తానని మంత్రి పొంగులేటి వారికి హామీ ఇచ్చారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అమలు చేయాలి..

**-తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కాక ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు...**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి3) మండల కేంద్రంలో సిపిఎం పార్టీ సమావేశంలో జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతివొక్కరికి అమలు చేయాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం సింగరేణి మండల కమిటీ సమావేశం బాణోత్ బన్సిలాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సంక్షేమ పథకాలను అందరికీ ఇచ్చినట్లుగా గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు రుణమాఫీ,500 గ్యాస్ సిలిండర్లు పథకంలలో అర్హులైన వారికి రాలేదని విమర్శలు,ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని,ప్రస్తుతం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక వివాదాస్పదంగా వుందని,ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు పెట్టిన నిబంధనలు కారణంగా అర్హులైన వారు నష్టపోతున్నారని,రైతుభరోసా అమలు విషయంలో తేదీల మార్పు,ఇచ్చే సహాయం కుదింపు రాష్ట్ర ప్రభుత్వ చిత్త శుద్దిని ప్రశ్నించవలసి వస్తున్నదని విమర్శించారు.ఆరు గ్యారంటీలను సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అమలు చేయాలన్నారు.లేని యెడల ప్రజలను కదిలించి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశం లో పార్టీ జిల్లాకమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే నరేంద్ర,డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు,మండల కమిటీ సభ్యులు పండగ కొండయ్య,సూరభాక దానమ్మ,వై.రవి,కె.ఉపేందర్,జి వెంకటేశ్వర్లు,అజ్మీరా, శోభన్,భూక్యా.లక్ష్మణ్,ముండ్ల యాకాంబ్రం,అన్నారావు కృష్ణ బానోతు కిషన్,దాసరి సైదులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 04 ఫిబ్రవరి 2025

# ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి ....

## –స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డిఆర్వో ఏ. పద్మజ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణికి సంబంధించి వచ్చిన ప్రతి అర్జీనీ పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని అన్నారు. రఘునాథపాలెం మండలం చింతగట్టు రెవెన్యూ గ్రామానికి చెందిన కే. ద్రౌపది గ్రామంలో తనకు ఒక ఎకరం 15 గుంటల వ్యవసాయ భూమి ఉందని, ఆ భూమికి రైతు భరోసా డబ్బులు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, గ్యాస్ సబ్సిడీ డబ్బులు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు జమ కాగా, బ్యాంకు వారు ఆ డబ్బులను రుణం క్రింద నిలిపివేయడం జరిగిందని, ఆ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తూ వెంటనే పరిశీలించి సమస్య పరిష్కరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన సి. హెచ్. మట్టయ్య తనకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లో పేరు తప్పుగా నమోదయిందని, దీని వల్ల తనకు ఫించన్ రావడం లేదని, తనకు ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం విడిఓస్ కాలనీకి చెందిన ఎస్. ప్రసాద్ రెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తనకు నాలుగో విడతలో రుణమాఫీ కాలేదని, రుణమాఫీ పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సహకార అధికారికి రాస్తూ పరిశీ లించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏ. అరుణ, పాల్గొన్నారు.



# మిర్చిరైతులను దెబ్బతీస్తున్న సిండికేట్ జెండాపాటలోనే మోసం

## –రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం జెండాపాటను అడ్డుకున్న సి.పి.ఐ, రైతు సంఘం

## – రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం: ఎ. ఎం. సి. ఛైర్మెన్







**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ఖమ్మం మార్కెట్లో ధర రాకుండా మిర్చిరైతులను సిండికేట్ వ్యవహారం రైతులను దెబ్బతీస్తున్నదని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపిం చారు. వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి మిర్చిరైతులకు ధర రాకుండా నియంత్రి స్తున్నారని ఆయన తెలిపారు. పరిస్థితిలో మార్పురా కుంటే ఖమ్మం మిర్చియార్డ్ లో లావాదేవీలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. భారత కమ్యూనిస్టుపార్టీ (సి.పి.ఐ) తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో జరిగిన మిర్చి జెండాపాటను అడ్డుకున్నారు. వ్యాపారులు సిండికేట్ గా మారి మిర్చిరైతులకు గిట్టుబాటు ధరలేకుండా అడ్డుకుంటున్నారని రైతులతో కలిసి అందోళన చేపట్టారు. ఆందోళనతో దిగివచ్చిన మార్కెట్ కమీషనర్ తిరిగి జెండాపాటను నిర్వహించారు. మొదట రూ.13 వేలుగా నిర్ణయం జరిగిన జెండాపాట, సి.పి.ఐ, రైతు సంఘం ఆందోళన తరువాత మరల జెండాపాట నిర్వహించగా రూ.14, 200/– లుగా నిర్ణయించారు. కేవలం వ్యాపారులు సిండికేట్ కారణం గానే మిర్చిధర తగ్గుతుందని దీనితో మరోసారి రుజువైంది. రైతు సంఘ ం, సి.పి.ఐ ఆందోళనతో వ్యాపార లావాదేవీలు రెండు గంటలపాటు నిలిచిపో యాయి. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ, ఈ ఏడాది మిర్చిపంటకు పెట్టుబడి గణనీయంగా పెరిగిందని, అదే సమయంలో దిగుబడి తగ్గిందని తెలిపారు. వ్యాపారులు మార్కెట్ ఉద్యోగులు కలిసి రైతులను దోపిడీ చేస్తున్నారని ధర తగ్గేందుకు సిం డికేటే కారణమన్నారు. ఆరుగాలం కష్టపడి పండి ంచిన పంటకు గిట్టుబాటు ధర రాకుండా వ్యాపారులు అడ్డుకుంటుంటే దానిని అడ్డుకోవలసిన ఉద్యోగులు యధాశక్తి సహకరిస్తున్నారని ఆయన తెలిపారు. కేంద్రప్రభుత్వం వ్యవసా యోత్పత్తులకు మద్దతు ధర కుండా అడ్డుపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసా య3 మార్కెట్లలో గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు చేపట్టడంలో వైఫల్యం చెందుతుందన్నారు. మొదట వెయ్యి తగ్గిన పాట తర్వాత ఎందుకు పెరిగిందని, వ్యాపారులు కొద్దిమాత్రమే హాజరవుతున్నారని, ఈ సిండికేట్ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే మార్కెట్ను అడ్డుకుంటామని, కార్యకలాపాలను అడ్డుకుం టామని హేమంతరావు హెచ్చరించారు.

**–గిట్టుబాటు లభించేలా చర్యలు**

రైతులకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని ఎ.ఎం.సి. ఛైర్మెన్ యరగర్ల హనుమంతరావు తెలిపారు. ఆందోళన చేస్తున్న సి.పి.ఐ, రైతు సంఘం నాయకులతో తన చాంబర్లో చర్చలు జరిపారు, మిర్చి ధర తగ్గడానికి కారణాలను సి.పి.ఐ. రైతు సంఘం నేతలు ఛైర్మెన్కు వివరించారు. ఈ సందర్భంగా రైతులు గోనెసంచి ధర బయట మార్కెట్లో రూ.50 ఉండగా వ్యాపారులు రైతులకు రూ. 25 మాత్రమే చెల్లిస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు నష్టం జరుగకుండా వ్యాపారలావాదేవీలు జరిగేలా చూడాలని విజ్ఞప్తిచేశారు. చర్చల అనంతరం హన్మంతరావు మాట్లాడుతూ అతి కొద్దిరోజులలో రైతు సంఘం నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తామని, రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండిసురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా, సి.పి.ఐ రాష్ట్ర సమితిసభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్ కొండపర్తిగోవిందరావు, జిల్లా కార్యవర్గసభ్యులు పోటు కళావతి, మిడికంటి వెంకటరెడ్డి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామ కృష్ణ, పగడాల మల్లేష్, సి.పి.ఐ రైతు సంఘాల నాయకులు పుచ్చకాయల సుధాకర్, యడ్లపల్లి శంకరయ్య, ఇటికాల రామకృష్ణ, బాగం ప్రసాద్, కూచిపుడి రవి, నూనెశశిధర్, రాసాలమోహన్రావు, అబ్బూరి మహేష్, ఎం.శ్రావన్, బానోత్ రవికుమార్, పోటు పూర్ణచంద్రావు, మార్గం శ్రీను, లక్కలకృష్ణ, నంబూరి శంకర్రావు, వెన్నం భాస్కర్రావు, మామిళ్ళ సుదర్శన్, భూక్యారవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధితో బాధపడుతున్న పాపకు ఆర్థిక సహాయం

## – పాస్టర్ కోట విజయపాల్ ,ప్రొఫెసర్ ఉద్దగిరి హర్షవర్ధన్ చేతుల మీదగా



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
యువ సేవా సమితి ఆధ్వర్యంలో సోమ వారం నాలుగు సంవత్సరాల పాప రక్తం గుండెల్లోకి వెళ్ళకుండా ఊపిరి తిత్తుల కి వెళుతుంది ఆపరేషన్ చేపిం చడానికి వారి దగ్గర డబ్బులు లేకపోతే యువసేవ సమితి సభ్యులను సంప్రదించడం జరిగింది . వారు దాతల సహకారంతో 13,023 రూపాయలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ కోట విజయపాల్, ప్రొఫెసర్ ఉదయగిరి హర్షవర్ధన్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా యువ సేవ సమితి చేస్తున్న సేవలు అనేకమంది యువతకు ఆదర్శం , చలికాలంలో ఉంటున్న యాచుకులకు దుప్పట్లు, ఆరోగ్యంతో బాధపడుతున్న పెద్ద కుటుంబం వారికి ఆర్థిక సహాయం, అనేక కార్యక్రమాలు చేయటానికి వీళ్ళని ప్రోత్సహిస్తున్న దాతలైన వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువసేవ సమితి సభ్యులు ఆఫ్రిడ్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి మున్సిపల్ కమిషనర్



**సూర్యా ప్రతినిధి ఖమ్మం**
ప్రజావాణి కార్యక్ర్ మంలో వచ్చినటు వంటి దరఖాస ్తులను త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు చేప ట్టాలని మున్సిపల్ కమిష నర్ అభిషేక్ అగస్త్య అధికారులకు సూచించా రు. సోమవారం మున్సి పల్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ మున్సిపల్ అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో ఆయన దరఖాస్తులు స్వీకరించారు. డివిజన్లో లో చెత్త చెదారం వేసి ఆపరిశుభ్రంగా పిచ్చి మొక్కలు పెరిగి ఉన్నటువంటి ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేయించాలని ఆ ప్రాంతం వారు వచ్చి అర్జీ ఇవ్వగా అట్టి ప్రదేశాన్ని పరిశీలించి శుభ్రపరిచారా చర్యలు చేపట్టాలని శానిటరీ సూపర్వైజర్ ని కమిషనర్ ఆదేశించారు. రెవెన్యూ సంబంధించిన కంప్లైంట్స్ రాగా అవి అక్కడే పరిష్కారం అయ్యేలా ఉండటం తో తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆర్వో కి చెప్పగా అక్కడే వాటికి పరిష్కారం చూపడం జరిగింది .టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ కంప్లైంట్స్ రాగా వాటిని ఫీల్డ్ విజిట్ చేసి పరిష్కారం చూడాలని ఈ ఈ ఏసిపి లకు సూచించారు. ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో 60 డివిజన్ల జవాన్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ కి ట్రేడ్ లైసెన్స్ మీద అవగాహన కల్పించేందుకు రెవెన్యూ అధికారి గాంద్ల శ్రీనివాసరావు శానిటరీ సూపర్వైజర్ ఎం సాంబయ్య కలిసి మీటింగ్ ఏర్పాటు చేసి, ట్రేడ్ లైసెన్స్ ఎలా వసూలు చేయాలి ఎవరెవరికి ట్రేడ్ లైసెన్స్ ఇవ్వాలి అనేదానిమీద అవగాహన కల్పించారు.

# స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ భూ కేటాయింపు అంశం మా దృష్టిలో ఉంది

-అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, -భూ బదలాయింపునకు మార్గాలను అన్వేషిస్తున్నాం.

-ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తాం. :- అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి.

-రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పాలసీ రూపొందించే పనిలో ఉన్నాం..





ఖమ్మం (సూర్య బ్యూరో):

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు ఖమ్మం జిల్లాలోని మూడు ప్రధాన జర్నలిస్టు సంఘాలు, స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ ప్రతినిధుల బృందం అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాసరెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసింది. ఖమ్మం నియోజకవర్గ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు మీద సుదీర్ఘంగా చర్చించింది. ప్రభుత్వ జీవోలు, సొసైటీ ఏర్పాటు, సుప్రీంకోర్టు తీర్పు వంటి అంశాలను ఈ సమావేశంలో జర్నలిస్టు బృందం ప్రతినిధులు అడిషనల్ కలెక్టర్ కు సవివరంగా తెలియజేశారు. రాష్ట్రవ్యాప్త జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని అభినందిస్తూనే, త్వరితగతిన , మొదటి ప్రాధాన్యతతో ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని యూనియన్లు , సొసైటీ ప్రతినిధుల బృందం అడిషనల్ కలెక్టర్ ను కోరింది. రాష్ట్ర వ్యాప్త పాలసీ తో పాటు, ఖమ్మంలోని స్తంభాద్రి జర్నలిస్ట్ సొసైటీ అంశంలో కూడా న్యాయ నిపుణులతో సంప్రదించి ఒక నిర్ణయం తీసుకుంటామని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మూడు యూనియన్లు, హౌసింగ్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. స్తంభాద్రి జర్నలిస్ట్ సొసైటీ భూ కేటాయింపులకు, సుప్రీంకోర్టు తీర్పులకు సంబంధం లేదన్న జర్నలిస్టు ప్రతినిధుల బృందం వాదనను కూడా పరిగణలోకి తీసుకొని పరిశీలిస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. స్తంభాద్రి సొసైటీకి భూమి బదలాయింపు జరిపే దశలో ప్రక్రియ నిలిచి ఉన్నదని , వెంటనే జిల్లా అధికారులు, ప్రభుత్వ పెద్దలతో చర్చించి సత్వరం పరిష్కరిస్తామని తెలిపారు. న్యాయ నిపుణుల సలహా, ప్రభుత్వ అనుమ తితో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని త్వరితగతన పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే (ఐ జే యు ) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు, టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా కార్య దర్శి చిర్రా రవికుమార్, స్తంభాద్రి సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి వెన్నబోయిన సాంబశివరావు, ఫెడరేషన్ నాయకులు రాము పాల్గొన్నారు.

# వేడుకగా కలికితురాయి కవితా సంపుటి ఆవిష్కరణ










ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:

ఖమ్మం నగరంలోని విడివోస్ కాలనీలోని సర్వజ్ఞ హైస్కూల్లో సాహితీవేత్త గరిడేపల్లి శోభనాద్రి రచించిన కలికితురాయి కవితా సంపుటి ఆవిష్కరణ వేడుక గా జరిగింది. జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆవిష్కరణ సభలో ముఖ్యఅతిథిగా జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ సామాజిక అంశాలపై శోభనాద్రి మస్తిష్కం నుంచి జాలి పడిన 60 కవితలతో ఈ కవితా సంపుటిని రూపొందించడం అభినందనీయం అన్నారు.

అణగారిన వర్గాల ప్రజల బాధలను సమాజంలో జరుగుతున్న అన్యాయాలను , సమస్యలను శోభనాద్రి తన కవితల ద్వారా ఎలుగెత్తి చాటారని తెలిపారు. కలిగితురాయి కవితా సంపుటి రచయిత గరిడేపల్లి శోభనాద్రి మాట్లాడుతూ తన వృత్తిలో నిమ గ్నం అవుతున్న తరుణంలో సాహిత్య మిత్రుల ప్రోత్సాహంతో కవితలు రాయడం ప్రారంభించానని , సమాజంలోని ప్రతి అంశాన్ని తాను చిన్నప్పటినుండి గమనించిన, ఎదుర్కొన్న అనుభవాలను ఇతివృత్తంగా చేర్చుకొని కవితలు రాశానని , ఈ కవితా సంపుటి ప్రచురణకు మువ్వా శ్రీనివాసరావు పెద్ద మనసుతో సహకరించి ప్రోత్సహించడం తనలాంటి వర్ధమాన రచయితలకు కొండంతండగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ ఆవిష్కరణ సభకు జాషువా సాహిత్య వేదిక ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు, అతిథులుగా సాహితీవేత్తలు నామా రామారావు, యలమందల జగదీష్, పురిమళ్ళ సునంద, యనగందుల దేవయ్య, లెనిన్ శ్రీనివాస్, కట్టుకోజుల రమేష్, రాచమల్లు ఉపేందర్, బుక్కా సత్యనారాయణ, తాళ్లూరి రాధా, కొండ్రు బ్రహ్మం, శోభనాద్రి బంధుమిత్రులు తదితరులు హాజరయ్యారు. గరిడేపల్లి శోభనాద్రి సతీమణి పుష్పావతి వర్ధంతి జ్ఞాపకార్థం రోజున శోభనాద్రి రచించిన కలికితురాయి కవితా సంపుటిని ఆవిష్కరించారు. సభానంతరం పుస్తక రచయిత గరిడేపల్లి ని అతిథులు ఘనంగా సత్కరించారు.

# ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమం విజయవంతం....

-53 మంది బాలకార్మికులకు విముక్తి : పోలీస్ కమిషనర్



ఖమ్మం (సూర్య బ్యూరో):

ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నా రు. ఈ ఏడాది జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 53 మంది బాల బాలికలను గుర్తించి విముక్తి కలిగించినట్లు తెలిపారు. బాలురు-44, బాలికలు 04 మొత్తం మంది 53 మంది వున్నారని అన్నారు. ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన వారు16 మంది, తెలంగాణ రాష్ట్రానికి చెందిన 37 మంది వున్నట్లు తెలిపారు. 02 కేసు నమోదు కాగా 44 బాలకార్మికులని వారి తల్లిదండ్రులకు అప్పగించారని, మరో 09 మందిని రెస్క్యూ హోమ్ కు తరలించారని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కో సం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామన్నారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయినా బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కాల్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని అభినందించారు.

# 42 పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను అభినందించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం (సూర్య బ్యూరో):





తెలంగాణ రాష్ట్ర 3వ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో 42 పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. కరీంనగర్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జనవరి 28 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు జరిగిన క్రీడాపోటీల్లో 29 క్రీడాంశాలకు 20 పోలీస్ జోన్‌ల నుంచి సుమారు 2400 క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు. కరీంనగర్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోని 12 వేదికల ద్వారా ఈ క్రీడాపోటీలను నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్, రెజ్లింగ్, షటిల్, బ్యాడ్మింటన్, జూడో, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, షటిల్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్ తదితర పోటీలు పతకాలు సాధించారు. ఓవరల్ చాంపియన్ షిప్ మూడవ స్థానంలో భద్రాద్రి జోన్ నిలిచింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...ఇదే క్రీడస్ఫూర్తిలో జాతీయ స్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో పతకాలు సాధించాలి అకాంక్షించారు. పోలీసు ఉద్యోగమనేది ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, ఒత్తిడిని అధిగమించేందుకు ఇలాంటి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. మహిళా ఉద్యోగులు సైతం రాష్ట్ర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని పతకాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, విజయబాబు, ఏసీపీ (ఏఆర్) నర్సయ్య, సుశీల్ సింగ్ పాల్గొన్నారు.

# విశ్వశాంతిలో వసంత పంచమి వేడుకలు



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

బ్రహ్మ దేవుని భార్య, జ్ఞానమునకు ప్రతీక సరస్వతి దేవి. సరస్వతి దేవి సర్వవిద్యలకు నిలయం.సరస్వతీ దేవి జన్మదినం అయిన వసంత పంచమి పర్వదినం పురస్కరించుకొని సోమవారంవిశ్వశాంతి విద్యాలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. సరస్వతీ నమస్తుభ్యం.. వరదే కామ రూపిణి ,విద్యారంభం కరిష్యామి అంటూ..సరస్వతీ శ్లోకాలు ఆలపించారు. అజ్ఞానాన్ని పోగొట్టి జ్ఞానాన్ని నింపమని వాక్కు, బుద్ధి ,వివేకం, విద్య కళలు, విజ్ఞానం...వీటన్నిటికీ అది దేవత అయిన సరస్వతీ దేవిని పూజించారు.సరస్వతి శ్లోకాలకు చిన్నారులు నృత్యం చేశారు .పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

మధిర, సూర్య మేజర్ న్యూస్:





హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి ఏడాది మాఘ మాసంలో శుద్ధ పంచమి రోజున వసంత పంచమిని జరుపుకుంటారు. సరస్వతీ దేవి జన్మించినట్లు పురాణాల ద్వారా తెలుస్తుంది.ఈ రోజున సంగీతం, కళలకు దేవత అయిన సరస్వతీ దేవిని ప్రత్యేకంగా పూజిస్తారు. ఈ పండుగ పర్వదినాన ప్రతి ఒక్క పాఠశాల, కళాశాలతో పాటుదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈరోజున సరస్వతీ దేవిని పూజించిన వారికి ఎంతో పుణ్యం లభిస్తుందని నమ్ముతారు. అంతేకాదు పిల్లలకు ఈరోజున అక్షరాభ్యాసం చేయించడం వల్ల వారు త్వరగా పురోగమిస్తారని, ఇంట్లో కూడా సానుకూల శక్తి ప్రవాహం పెరుగుతుందని, మనసు ఏకాగ్రతతో ఉంటుందని నమ్ముతారు. ఈ సందర్భంగా మధిరలోని కన్యకా పరమేశ్వరి ఆలయం, స్వామి అయ్యప్ప దేవాలయం వనిత వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా జరిపారు, చిన్న పిల్లలకు అక్షరాభ్యాస తంతు జరిపించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాల్లో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.

